"నీకేం తొందరొచ్చిందిరా! ముందు వాడిని స్నానం చేయనీయ్! వాడికి కాలేజీకి టైమ్ అవుతోంది

నువ్వు స్నానం చేసినా చేసేదేం వుంది బలాదూర్ తిరగడం తప్ప తల్లి గొంతు ఖంగుమనడంతో నిశ్శబ్దంగా బాత్‌రూమ్ నుండి బైటకు వచ్చాడు సుందరం

సుందరం బి ఎస్సి పస్ట్‌క్లాస్

బి ఎస్సీ పస్ట్ క్లాస్‌లో పాసైన వాళ్ళు లక్షల్లో వున్నారు కాబట్టి వుద్యోగం దొరక లేదు లక్షల్లో లక్షలేం ఖర్మ కోట్ల బి ఎస్సీలున్నా వుద్యోగాలు వచ్చేవారికి వస్తూనే వున్నాయి

వస్తున్నాయంటే వారికి కోట్లతో వ్యవహారం చేసే ఆఖరికి కోట్లున్న వ్యక్తులతో పరిచయా లుంటాయి కాబట్టి వారికి వుద్యోగాలొస్తున్నాయి

లేదా పాతికో ముప్పైయో చదివించేందుకు వారివద్ద డబ్బుంటుంది లేదా రిజర్వేష నుంటుంది

సుందరానికి ఇవేవీ లేవు కాబట్టి వుద్యోగం రాలేదు వుద్యోగం రాలేదని పెళ్ళి కాలేదని జాలిపడి రోజులు గడవకుండా నిల్చిపోవు కాబట్టి సుందరానికి ఈ రోజుతో ప్రభుత్వ వుద్యోగం వచ్చే వయోపరిమితి నిండి పోయింది

ఏవిట్రా వెదుకుతున్నావ్ అలమరంతా కలియ తోడుతున్న సుందరాన్ని అడిగింది చెల్లెలు సుకన్య

మొన్న టోపజ్ బ్లేడొకటి పెట్టానే! కనబడటం లేదు చెప్పాడు


నిన్న నేను తీసుకొన్నా లేవోయ్ ఇప్పుడు నీ అందానికేం తక్కువొచ్చింది పేపర్ చదువుతూ న్నుడి గడ్డం మీద వాలిన దోమను అదిలిస్తూ అన్నాడు కృష్ణశాస్త్రి

ఈ రోజు నా పుట్టిన్రోజు షేవ్ చేసుకుందామని చెప్పబోయి ఆగిపోయాడు

పుట్టిన్రోజని చెపితే తనకిక ప్రభుత్వోద్యోగం రాదని తెల్సిపోతుంది దాంతో ఇంతెత్తున ఎగురుతాడు

బట్టలేసుకొని ఫైలు పట్టుకొని బయల్దేర బోయాడు

జేబులు తడుముకొని సుకన్యా! ఓ అయిదు అప్పుగా ఇస్తావటే! ఇంటర్వ్యూ అయ్యేసరికి లేట్ అవుతుంది తండ్రికి వినబడకూడదని గొణిగాడు



# సుందరమరణం


## ఎ.యస్. రాజశేఖర్

కానీ విన్నాడు కృష్ణశాస్త్రి

అప్పుగా అట సిగ్గులేదురా ఆడపిల్ల– దాన్ని నమ్మించి తీసుకుపోవడానికి నీకంటే చిన్నదైనా కష్టపడి కుట్టు స్కూల్‌లో పని చేసి నూటయాభై తెస్తుందది

దాని సొమ్ము కూడా కాజేయడానికి బుద్ధుండాలి కొడుకును తిట్టడం మొదలెట్టాడు కృష్ణశాస్త్రి

ఇక్కడో విషయం గమనించాలి ఆ తిట్టడంలో ద్వేషం వుంది కసి వుంది ఈ బరువు ఎప్పుడు దిగుతుందా– కొంచెం మోటుగా చెప్పాలంటే వీడెప్పుడు ఇంట్లోంచి పోతాడ్రా భగవంతుడా' అన్న ఆక్రోశం వుంది



పాపం కృష్ణశాస్త్రి యు డి సి కష్టపడి కొడుకును డాక్టర్ చేయాలని చదివిస్తే వాడు డాక్టరు కాదు గదా కనీసం కాంపౌండరన్నా కాక రోడ్లు కొలుస్తుంటే బాధపడుతూ వ్యవస్థలోని లోపాన్ని గమనించక కొడుకులను మానసికంగా హింసలు పెట్టే మధ్య తరగతి బడుగు జీవులకు వుదాహరణ

అబ్బ నీ సోది ఆపునాన్నా' వాడెళ్ళేది ఇంటర్వ్యూకట తన పర్సులోంచి అయిదు నోటు తీసిస్తూ అంది సుకన్య

వెళ్ళొస్తాను చెప్పి కదిలాడు

గుడ్‌లక్‌రా అన్నయ్యా' వాకిలి దగ్గర నిలబడుతూ అంది సుకన్య

తను డిగ్రీ పాసయ్యాక మొట్టమొదటిసారిగా ఇంటర్వ్యూకు వెళ్ళడం గుర్తొచ్చింది సుందరానికి

తండ్రి తనను స్వయంగా దగ్గరుండి బస్ ఎక్కించడం ఇంటర్వ్యూనుండి రాగానే వుద్యోగం వస్తుందిరా' నీకు తప్పకుండా వస్తుంది అని కళ్ళనిండా ఆశతో పలికిన అమ్మ గుర్తొచ్చారు

ఆ ఉద్యోగం రాలేదు అలానే ఇంటర్వ్యూలకు వెళుతున్నాడు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కాంపిటీషన్ సక్సెస్ టెస్ట్ యువర్ ఐక్యూ ఉహూ ఏవీ ఉపయోగపడలేదు

వీటన్నిటికంటే పవర్‌ఫుల్లైనది మరోటుంది అది లేదు సుందరం దగ్గర

కనీసం ఈ రికార్డ్ అసిస్టెంట్ పోస్టొచ్చినా చాలు బయటపడిపోతాడు తను అనుకొంటూ కాంపౌండు దాటుతున్న సుందరానికి ఆ ఆశ కూడా పెట్టుకోవద్దన్నట్టుగా పిల్లి ఎదురైంది

* * * * * *

ఇంటర్వ్యూ పూర్తయ్యేసరికి సాయంత్రం నాలుగు అయింది

ఇంటర్వ్యూ అంటే ఆఫ్రికాలోని అడవుల గురించి బెనజీర్ గురించి ప్రశ్నలేసే ఇంటర్వ్యూ కాదు

వున్నవి పది పోస్టులు రిజర్వేషన్స్ పోగా మిగిలినవి ఆరు వాటికి అయిదు వందల అభ్యర్థులు వారందర్నీ ఇంటర్వ్యూ చేయాలంటే చేయాలన్నట్టుగా ఒరిజనల్స్ అన్నీ చూసి పంపేసాడు ఓ ఆఫీసర్

నిర్వేదంగా బయట కొచ్చాడు సుందరం

ఇంతకుముందు ఇంటర్వ్యూ అంటే మనసంతా ఎక్సైటింగ్‌గా వుండేది ఇప్పుడదేం లేదు వుద్యోగం రాదనిఎలాగు తెల్సిపోతుంటుంది విరక్తి ఈ జీవితంమీద కష్టపడి చదివినా వుద్యోగాలు చూపలేని ప్రభుత్వం మీద వుద్యోగం ఇవ్వకున్నా కనీసం నిరుద్యోగ భృతి ఇవ్వలేని ప్రభుత్వంమీద వోట్లకోసం తీర్చలేనివాగ్దానాలు చేసే నాయకులమీద విరక్తి అంతే

ఎమ్ కె హెయిర్ డ్రెసర్స్ షాపులోని అద్దాల్లోంచి తన ప్రతిబింబం చూసుకొంటూ ముందుకు నడిచేడు సుందరం

తన అభిమాన నటుడు కమల్ ఆకలి రాజ్యం గుర్తొచ్చింది దాంట్లో ఎమ్ ఎ ఫిలాసఫీ చదివి ఆఖరుకు బార్బరు షాప్‌లో చేరతాడు కమల్ తనకు కనీసం ఆ విద్యన్నా రాదు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనంతపురం బోర్డు చూస్తున్నాడు

ఈ కాలేజీలోనే తను చదువు వెలగబెట్టేడు మూడేళ్ళు మూడు క్షణాల్లా గడిచాయి

ఈ వుద్యోగం కూడా రాదు ఇక రైలు పట్టాలే గతి అనుకొంటూ నడుస్తున్న సుందరానికి కాలికేదో తగలడంతో ఆగి చూసేడు

పర్సు ఎవరో పోగొట్టుకున్నారు పర్సు నిండుగా డబ్బు అంతే సుందరం జీవితం ఓ మలుపు తిరిగింది చివరి మలుపు

* * * * * * *

జాగ్రత్తరా నాయనా' మీ ఆపిసర్స్‌కు ఎదురు చెప్పేవ్ కాన్ఫిడెన్షియల్ రిపోర్టు నాశనం చేస్తారు సాయంత్రం త్వరగా వచ్చేయ్ ప్రేమగా చెప్పాడు కృష్ణశాస్త్రి

ఇప్పుడు సుందరానికి ఎనుగెక్కినంత సంబరంగా వుంది ఇది పాత పోలిక ఎయిర్ కండీషన్డ్ కంటెస్సాలో కూర్చుని ప్రయాణిస్తున్నట్టుగా వుంది కారణం సుందరానికి వుద్యోగం వచ్చింది ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో క్లర్క్ సుందరం


ఆ తర్వాత పది రోజులు పండుగలా గడిచాయి ఆ ఇంట్లో

# నవ్వు నాలుగందాల ఆరోగ్యం

## తాతగారి కోపం

జీవితంలో ఎన్నో సంఘటనలు మనకి ఎదురవు తుంటాయి వాటిల్లో కొన్ని ఆనందం కలిగించేవి మరికొన్ని దుఃఖాన్ని మిగిల్చేవి మొదటి వాటని పదే పదే జ్ఞప్తికి తెచ్చుకొని రెండవ వాటిని మరచి పోవటానికి ప్రయత్నిస్తాం

మేము హైదరాబాదులో



చిక్కడపల్లిలో ఉంటున్నప్పుడు మా తాతగారు బామ్మగారు వేసవి కాలంలో మా ఊరు రావడం జరిగింది మా తాతగారికి కాస్త కోపం జాస్తి అప్పట్లో ఆ ప్రాంతంలో ముష్టివాళ్ళ బెడద విపరీతంగా ఉంది తెల్లవారు జామునే వాళ్ళ అర్థింపులు సుప్రభాతాలు రాత్రుళ్ళు ఆ అన్నార్తుల ఆర్తనాదాలే జోలపాటలు

ఒకరోజు మా కుటుంబ సభ్యులు (తాతగారితో పాటు) సాయంత్రం వరండాలో కూర్చుని తీవ్రంగా ఏ విషయం గురించో చర్చించు కుంటున్నారు ఇంతలో ఒక బిక్షువు అక్కడ ప్రత్యక్షమై యదావిధిగా అరిచాడు సరే మా తాత విషయం చెప్పానుగా చిర్రెత్తుకొనివచ్చి ఆయన వాడిని గెంటేసారు

ఒకటి రెండు నిముషాలు అయిన తరువాత ఆ ఆర్తనాదం నాకు మరింత దగ్గరగా వినిపించింది పుస్తకం ధ్యాసలో ఉన్న నేను ఆ విషయం పట్టించుకోలేదు "ఆ వెధవ ఇంట్లోకి కూడా వచ్చాడా" అన్న మా తాతగారి కేకతో నేను ఈ లోకంలోకి వచ్చాను

అక్కడున్న ఆ గది తలుపు దగ్గర ఉన్న అతనిని చూసి నేను నవ్వాపుకోలేక పోయాను మా తాతగారు కూడా అక్కడికి వచ్చి నాతో శృతి కలిపారు

ఇంతకి అసలు విషయ మేమిటంటే మా ఇంటివాళ్ళ అబ్బాయికి మిమిక్రీ అంటే బాగా ఇష్టం అందుకని అతడు ఆ రోజున పోయే ఆ అన్నార్తుల అర్థింపులని బాగా పరిశీలించి రాత్రుళ్ళు బాగా ప్రాక్టీసు చేసి మా తాతగారిని ఆటపట్టించడానికి అలా చేసాడుట

– కె శ్రీలత

## నాన్ స్టాప్ బస్

ఒకడు నాన్ స్టాప్ బస్ ఎక్కి తన పక్క సీట్లో కూర్చున్న ఇంకో అతనిని ఇలా అడిగాడు

ఏమండి మిగిలిన బస్‌లకి నాన్‌స్టాప్ బస్‌కి తేడా ఏమిటి?

రెండవతను మిగిలిన బస్సులు స్టాప్ వున్న ఊరు వస్తే ఆగుతాయి నాన్ స్టాప్ బస్సు అయితే ఎక్కడా ఆగదు

మరి మనం దిగాల్సిన ఊరు వస్తే ఎలాగా?

'ఊరు వచ్చేముందు గేట్ దగ్గర నిలబడి ఊరు రాగానే దూకేయటమే!'

అయితే ఈ బస్సు బయలు దేరాక ఎప్పుడు ఆగుతుంది ఎక్కడ ఆగుతుంది?

ఎక్కడ ఎప్పుడు పెట్రోలు అయిపోతే అక్కడ అప్పుడు ఆగిపోతుంది

ఎందుకంటారు?

మిగిలిన బస్సులకి బ్రేకు లుంటాయి కాబట్టి ఆపితే ఆగుతాయి నాన్ స్టాప్ బస్సుకి బ్రేకు లుండవు అందుకని పెట్రోలు అయిపోతేనే గాని దానంతట అది ఆగదు అనగానే మొదటతనికి భయం వేసి అయ్యో బాబోయ్! మీరంతా ఎలా ప్రయాణం చేస్తారు బాబు దీనిలో! నేను మాత్రం దిగిపోతాను– ఇందులో ప్రయాణం చేయటం నా వల్ల కాదు బాబూ' అని లేవగానే బస్సులోని మిగిలిన ప్రయాణీకులు గొల్లుమని నవ్వేశారు

– టి మంజుమానస్

## తేగలు

సాధారణంగా జనసంచారం ఎక్కువగా ఉన్న సెంటర్లలో తినుబండారాలు పండ్లు తోపుడు బండ్లపై నిలుపుకుని అమ్మేవాళ్ళను చూస్తుంటాం అలాగే అలాంటి వారిని బెదిరించి సొమ్ము చేసుకునే ఎర్ర టోపీల వారిని కూడా చూస్తుంటాం ఓ తేగల బండివాడు మంచి సెంటరు చూసుకుని బండి నిలిపి అమ్ముకుంటుండగా అక్కడకు ఓ పోలీసు వ్యానొకటి వచ్చి ఆగింది అందులోంచి యస్సైతో పాటు మరో కానిస్టేబుల్ దిగటం చూసిన బండివాడు భయంతో బండి తోసుకుంటూ ఓ గొందిలోకి పరుగెత్తటం మొదలెట్టాడు ఆ వెనకే కానిస్టేబుల్ కూడా చివరకు ఎలాగైతేనేం బండివాడ్ని పట్టుకున్నాడు కానిస్టేబుల్ ఎందుకయ్యా అలా పరుగెడుతావ్ మా అయ్యగార్కి తేగలంటే మహాఇష్టం ఇదుగో ఈ రెండ్రూపాయలకు తేగలివ్వు అన్నాడు అంతే ఆ తేగల బండివాడికి బంగారుపోయి నవ్వటం మొదలెట్టాడు' చంపేవు కదయ్యా ప్రేగులు తెగేలా పరిగెత్తాను అన్నాడు

– బి కృష్ణప్రసాద్

## సుందర మరణం

అడ్వాన్సిచ్చారమ్మా' అని సుందరం కృష్ణశాస్త్రికి రాధమ్మకు బట్టలు తెచ్చాడు సుకన్యకు చీర కొనిపెట్టాడు పాలిటిక్నిక్ చదువుతున్న తమ్ముడికి వాచ్ తెచ్చాడు

స్వీట్స్ తెచ్చాడు ఆనందంగా పండుగ జరుపుకొన్నారు పది రోజులూ హాయిగా గడిచాయి

పదకొండో రోజున సుందరం రైల్వే ట్రాక్‌మీద చచ్చిపడున్నాడు నీ కపుడే నూరేళ్ళు నిండాయిరా' అని గుండెలు బాదుకొని ఏడ్చారు తల్లిదండ్రులు

మొన్ననే వుద్యోగ మొచ్చింది ప్స్ అని బాధపడ్డారు స్నేహితులు

అయినా రాత్రి పూట రైల్వే ట్రాక్‌మీద ఎందుకంత అజాగ్రత్తగా నడిచ దో' అని చాలామందికి అర్థం కాలేదు

కనీసం మీకన్నా అర్థమైందా చదువరీ!

అర్థం కాలేదా' సుందరం పొరబాటున గూడ్స్ కింద పడలేదు కావాలనే పడ్డాడు

వుద్యోగం వచ్చాక ఎందుకు పడ్డాడు?సుందరానికేమన్నా పిచ్చా' అని మీరడగొచ్చు

కానీ సుందరానికి వుద్యోగం ర లేదు బ్రతికున్నా రాదు కూడా ఈ విషయం తెల్సే సుందరం చచ్చిపోయాడు

చనిపోయేముందన్నా కనీసం ముసలి తల్లిదండ్రులను సంతోషపెడదామని తనకు దొరికిన పర్సులోని డబ్బుతో బట్టలు తెచ్చాడు వుద్యోగం వచ్చిందని తన ఆఫీసుకు బోర్డు వుండదని అబద్ధమాడేడు కొడుకుకు వుద్యోగం వచ్చిందనే తృప్తితో నే వాళ్ళను వుండనిచ్చి తను వెళ్ళిపోయాడు ●